"అవును బాబూ! నాకు చాలామంది చెప్పారు... నా బాధలు
చెప్పుకుంటే మీరు తప్పక కనికరిస్తారని..."

ప్రకాశరావు జాలిగా చూశాడు. ఆవ్యక్తి అతి దీనమైనస్వరంతో
స్వవిషయం చెప్పుకపోతున్నాడు.

"ఎస్. ఎస్. ఎల్. సి ప్యాసయిన వెంటనే నాకు పెళ్ళిచే
సారు. పైచదువు చదవటానికి వుబలాటమే కాని డబ్బులేదు.
ఎక్కడా సరియైన ఉద్యోగంలేదు. చేసినా రెండుమూడు నెల
అప్పుడే నాకు యిద్దరు పిల్లలు బాబూ! నాకు కొద్దిగా సాహిత్యంతో
పరిచయ మేర్పడింది. ఈ కటిక దారిద్ర్యంతోనే కథలు వ్రాస్తు
న్నాను. దానివల్ల వచ్చేరాబడి శూన్యమనే చెప్పొచ్చు. దానిమీద
బ్రతుకుతాననే ఆశలేదు. నేను అసలు రాయటానికే బ్రతికున్నాను!
నేను బ్రతకాలంటే తిండికావాలి—దానికోసం డబ్బుండాలి—డబ్బు
కోసం నేను వుద్యోగం చెయ్యాలి."

అలా చెప్తూనే ఆవేశంలో గొంతుక పట్టుకపోయింది. మళ్ళీ
ప్రయత్నంమీద సవరించుకుంటూ "ఉద్యోగం కోసం అందుకే నా
ప్రాకులాట. అంతా మిమ్మల్ని చూడమన్నారు-కాని నా మనసు
యీదొంగతనానికి మనస్కరించలేదు. నా తాలూకు శక్తి సామ
ర్థ్యాలు చూపించి అందరిలో నిల్చుంటే న్యాయాన్ని ధర్మాన్ని
నిలిపే మీలాంటి అధికారుల హృదయాలు అన్యాయానికి పాల్పడ
వని నాకు తెలుసు. అంచేతనే నేను మిమ్మల్ని ముందుగా చూడ
లేదు. కాని నాదురదృష్టవశాత్తూ ఆయేభైమందిలో యెందరో పట్ట
భద్రులున్నారు— నాకంటే తెలివైనవారున్నారు, వాళ్ళకి ఉద్యో
గాలు దొరికాయి. లోకం యింత పచ్చగా వున్నప్పుడు పేదరికం

చేత చచ్చిపోవటం అంటే బాధగా వుంటుంది. బహుశః ఇలా చచ్చి పోతానన్న మాట క్షణంలో రేపిన భయమే యిలా తీసుకవచ్చింది."

ఆయాసంతో అలసిపోతున్న ఈవ్యక్తి వైపు చూసాడు. కళ్ళల్లో నీళ్ళు అలముకొని ఉన్నాయి. ప్రకాశరావు శాంతంగా మీ పేరు అన్నాడు.

"ఎస్. సత్యనారాయణ."

"సరే! ఓక్షణం బయట ఉండండి అని తను యింటర్వ్యూ కాగితాలు తీశాడు. సరిగ్గా తనుతీసివేసిన ఐదోవ్యక్తే యితను. ఇతని పేరు తీసివేసే ముసలివాని కొడుకును వేసుకున్నాడు.

ఒక్కసారి మనస్సు చివుక్కుమంది. ఈతని కష్టాలే యిదివరకు తెలిసివుంటే అంతపని చెయ్యలేక పోయేవాణ్నే అనుకున్నాడు. ఉద్యోగాలు వేసుకోవటంలో ఒక పద్ధతి అంటూ పెట్టుకున్నాక ఆపద్ధతినే అనుసరించకుండా వ్యక్తులకష్టాలతో ఉద్యోగాలకు ముడిపెట్టటం సబబు కాదని యిదివరకు అనుకున్నా యిప్పుడు నిర్ధారణకు వచ్చినట్లుయింది. ఉద్యోగాలకువచ్చిన వందమందిలో ఎవరి కష్టాలు వాళ్ళకే వుంటాయి- కష్టాలనేవి హెచ్చుతగ్గులు భరించే వ్యక్తులబట్టి వుంటాయిగానీ కష్టాలన్నీ నిజానికి ఒకే స్థాయిలోనివే!

మళ్ళీ సత్యనారాయణను పిలిచి "ప్రస్తుతానికి నేనేమీ చెయ్యలేను. మిమ్మల్ని దృష్టిలో పెట్టుకుంటానని చెప్పగలను.- అందాకా ఒక స్నేహితుడు అవసరానికిఆదుకున్నాడనియీపది రూపాయలూ తీసుకు వెళ్ళండ"ని యిచ్చాడు.

సత్యనారాయణ పుచ్చుకోలేదు.

నిశ్చయించుకున్నాడు. అప్పుడు ఆ నవలలో తనపాత్రకు తను న్యాయం చేసినా వాడ్నౌతానని అనుకున్నాడు.

రెండు నెలలు గడిచిపోయాయి. సత్యనారాయణ ఒక్కసారీ కనిపించలేదు. ప్రకాశరావుకు వాళ్ళయింటికివెళ్ళి పిలవటానికి యెందుకో అనుమానం వేసింది. తన ముఖం ఊరకనే ఆయనకు యెలా చూపించటమనీ వెళ్ళలేకపోయాడు.

ఒకనాటి ఉదయం ఎండ తీక్షణంగా కాస్తోంది. ఆఫీసుకు ప్రకాశరావు వెళ్తూ అంత దూరంనుంచే మామూలుగా సత్యనారాయణ ఇంటివేపు చూశాడు. అక్కడ చాలామంది జనం మూగివున్నారు. ఆజనంలో కాషాయవస్త్రాలతో నిలుచున్న ప్రేమసమాజీకులనుకూడా చూచి గబగబ అక్కడకు వెళ్ళాడు.

వాకిట్లో కట్టెమీద సత్యనారాయణ! ఆకట్టెమీద యిల్లాలు యిద్దరుపిల్లలు తలకొట్టుకొని బావురుమంటున్నారు. పెద్దపిల్ల "నాన్నా నాన్నా" అని గోలపెడుతోంది. శాశ్వతంగా నిద్రపోయిన ఆముఖం ఆయెండలో చిరునగవుతో మెరుస్తున్నట్లుంది! ప్రకాశరావు గుండె కంపించింది-అక్కడి మనుష్యులను తప్పించుకొని కట్టెదగ్గరకు వెళ్ళాడు. చుట్టూవున్న వాళ్ళతని వైపు సగౌరవంగా చూస్తున్నారు. ఆబిడ్డలను తీసి ఎత్తుకొని యింట్లో కూర్చోబెట్టినా గోలగా ముందుకు పడుతూ దొర్లుతూ వస్తున్నారు. అప్పుడు ఇరుగుపొరుగు అమ్మలక్కలు సత్యనారాయణ భార్యను ప్రక్కకు తీశారు. తను ఒకప్రక్క కాశాడు. కట్టె కదిలిపోతూంటే అంతదూరం శోకంతో పరువెత్తే ఆ యిల్లాలిని ఆపలేకపోయారు.

